www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

## జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ స్కూల్ ఫీజులపై రాయితీ కల్పించండి


3

హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 37 | మంగళవారం | 10 - 06 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

## ప్రజాసమస్యల పరిష్కారం కోసం



తొలిఅడుగు, హైదరాబాద్ : ప్రజాసమస్యల పరిష్కారానికి మరో వినూత్న కార్యక్రమానికి టీపీసీసీ శ్రీకారం చుట్టింది. మంగళవారం నుంచి ప్రజా ప్రతినిధుల కార్యక్రమం అందుబాటులోకి రానుంది. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ 2లో..

## ప్రభాకర్‌రావు నీచుడు



తొలిఅడుగు, హైదరాబాద్ : ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు పథకం ప్రకారమే లొంగిపోయి సిట్ ఎదుట హాజర య్యారని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. అమెరికాలోనే ప్రభా కర్‌రావుకు కేసీఆర్ 2లో..

- విద్యార్థులపై అదనపు భారం
- అసంతృప్తి వ్యక్తం చేస్తున్నా..మధ్యతరగతి, పేద వర్గాలవారు.

# ప్రయాణికులకు షాకిచ్చిన ఆర్టీసీ



తొలిఅడుగు, ప్రధాన ప్రతినిధి : ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ బిగ్ షాక్ ఇచ్చింది. బస్ పాస్ ఛార్జీలను పెంచింది. బస్ పాస్ ఛార్జీలను 20 శాతం మేర పెంచుతూ టీజీఎస్‌ఆర్టీసీ సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. సాధారణ ప్రజలతోపాటు స్టూడెంట్ పాస్ ధరలను సైతం పెంచింది. ప్రస్తుతం ఆర్డినరీ బస్ పాస్ నెలకు రూ.1,150 ఉండగా.. దానిని రూ. 1,400కు పెంచింది. అలాగే మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్ పాస్ ధర ప్రస్తుతం రూ.1,300 ఉండగా.. ఆ ధరను రూ.1,600కు పెంచింది. ఇక మెట్రో డీలక్స్ పాస్ రూ.1,450 ఉండగా.. ఆ ధరను రూ.1,800కు పెంచింది. అలాగే గ్రేటర్ హైదరాబాద్, గ్రీన్ మెట్రో ఏసీ బస్ పాస్ ధరలనూ పెంచుతూ నిర్ణయం తీసుకుంది. కొత్త బస్ పాస్ ధరలు ఈరోజు నుంచే అమల్లోకి వస్తాయని టీజీఎస్ ఆర్టీసీ స్పష్టం చేసింది. ఈ ఛార్జీల పెంపుతో నగరవాసులపై అదనపు భారం పడనుంది. మరోవైపు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళల కోసం మహాలక్ష్మి పేరుతో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది. ఈ పథకం అమలుతో ఆర్టీసీ తీవ్ర నష్టాల బాటలో నడుస్తోందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొందని మండిపడుతున్నారు. మరోవైపు తమ జీతభత్యాలు పెంచాలంటూ ఆర్టీసీ కార్మికులు గత నెలలో సమ్మెకు పిలుపునిచ్చిన విషయం విదితమే. అయితే ఆర్టీసీ కార్మిక నేతలతో ప్రభుత్వం చర్చలు జరిపింది. దీంతో ఈ సమ్మెను ఆర్టీసీ కార్మికులు తాత్కాలికంగా వాయిదా వేశారు. ఇక అదే సమయంలో ఆర్టీసీ కార్మికుల సమ్మె పిలుపుపై సీఎం రేవంత్ రెడ్డి ఓ కార్యక్రమం వేదికగా స్పందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.లక్షల కోట్ల అప్పులు చేసిందని విమర్శించారు. ఆ అప్పులకు వడ్డీలు చెల్లించడంతోనే తమ ప్రభుత్వానికి వస్తున్న ఆదాయంలో కొంత భాగం వెళ్లిపోతుందన్నారు. అలాంటి వేళ ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగితే.. పరిస్థితి మరింత కష్టంగా మారుతోందని సీఎం స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో సమ్మెపై పునరాలోచన చేసుకోవాలంటూ ఆర్టీసీ కార్మిక నేతలకు సూచించారు. అలాంటి వేళ.. ప్రభుత్వంతో జరిగిన సమావేశంలో ఏకాభిప్రాయానికి వచ్చిన ఆర్టీసీ కార్మిక నేతలు ఈ సమ్మెను వాయిదా వేసిన సంగతి తెలిసిందే.



అదానీ పోర్టుకు ప్రపంచంలోనే అతిపెద్ద

## కంటైనర్ నౌక

- విళింజం పోర్టుకు చేరుకున్న ఎంఎస్‌సీ ఇరీనా
- భారీ సామర్థ్యంతో రికార్డు సృష్టించిన నౌక

తొలిఅడుగు, డెస్క్ : భారత సముద్ర వాణిజ్య రంగంలో మరో చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. ప్రపంచంలోనే అతిపెద్ద కంటైనర్ నౌక 'ఎంఎస్‌సీ ఇరినా' ఈ రోజు అదానీ గ్రూప్ నిర్వహిస్తున్న 2లో..

## రికార్డ్ స్థాయిలో యాసంగి ధాన్యం కొనుగోళ్లు

- ☐ 8,378 కొనుగోలు కేంద్రాల నుండి 72 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- ☐ 2023 తో పోలిస్తే 13 లక్షల మెట్రిక్ టన్నులు అధికం
- ☐ 12.33 లక్షల మంది రైతులకు 15,121 కోట్ల చెల్లింపులు
- ☐ బి.ఆర్.ఎస్ పాలనతో పోలిస్తే అదనంగా 9,139 కోట్ల చెల్లింపులు
- ☐ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ ద కుమార్ రెడ్డి




తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణా రాష్ట్రంలో ధాన్యం దిగుబడి సంచలన రికార్డు నమోదు చేసుకుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బి.ఆర్.ఎస్ పాలనతో పోల్చుకుంటే సరిగ్గా జూన్ 8 నాటికి అధికంగా 13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్నిరాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసిందని ఆయన వెల్లడించారు. సోమవారం ఆయన ధాన్యం కొనుగోళ్ల విషయంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. బి.ఆర్.ఎస్ పాలన చివరి రోజుల్లో అంటే సరిగ్గా జూన్ 8 నాటికి నాటి ప్రభుత్వం 59 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయగా రాష్ట్రంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అదే జూన్ 8 నాటికి 72 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసిందని ఆయన తెలిపారు. వానా కాలం సీజన్ లో రికార్డు స్థాయిలో దిగుబడి అయిన ధాన్యాన్ని పరిగణనలోకి తీసుకోవడంతో పాటు ప్రస్తుత వానాకాలం సీజన్ లో సాగు అయిన విస్తీర్ణాన్ని దృష్టిలో 2లో..

## హైకోర్టును ఆశ్రయించిన ఆర్సీబీ



తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్: బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద ఐపీఎల్ విజయోత్సవాల సందర్భంగా చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటనలో తమపై నమోదైన 2లో..

## ఈ ప్రాంతాల్లో వర్షాలే వర్షాలు




తొలిఅడుగు, హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల్లో విచిత్ర వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి.. రుతుపవనాల మందగమనంతో ఎండలు ఠారెత్తిస్తున్నాయి.. మరికొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు 2లో..

## పెరుగుతున్న కరోనా కేసులు

- దేశంలో మరోసారి అడుగుపెట్టిన కరోనా రక్కసి..



తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్: దేశంలో మరోసారి అడుగుపెట్టిన కరోనా రక్కసి.. అంతకంతకూ విజృంభిస్తోంది. పదులు, వందలుగా ఉన్న కేసులు ఇప్పుడు వేలకువేలుగా పెరిగిపోవడం చూస్తుంటే మళ్లీ పాతరోజులొస్తాయా అన్న భయాందోళన వ్యక్తమవుతోంది. కొన్ని రోజుల్లోనే మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 6 వేలు క్రాస్ అయింది.. భారతదేశంలో ఆదివారం నాటికి యాక్టివ్ కోవిడ్-19 కేసుల సంఖ్య 6000 మార్కును దాటింది.. ప్రస్తుతం దేశంలో 6491 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. గత 24 గంటల్లో 358 కొత్త కేసులు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. గత 24 గంటల్లో ఎలాంటి 2లో..

## గంటన్నరగా విచారణ



తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావును పోలీసులు ప్రశ్నిస్తున్నారు. వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ నేతృత్వంలో విచారణ జరుగుతోంది. దాదాపు గంటన్నరగా ప్రభాకర్ రావును 2లో..

# అదానీ పోర్టుకు ప్రపంచంలోనే అతిపెద్ద కంటైనర్ నౌక

మొదటిపేజీ తరువాయి

కేరళలోని విళింజం అంతర్జాతీయ ఓడరేవుకు చేరుకుంది. ఈ భారీ నౌక మంగళవారం వరకు ఇక్కడే ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ పరిణామం అత్యంత భారీ కంటైనర్ నౌకలను (అల్ట్రా-లార్జ్ కంటైనర్ వెసెల్స్ - యూఎల్‌సీవీ) నిర్వహించడంలో విళింజం పోర్టుకున్న అపార సామర్థ్యాన్ని స్పష్టం చేస్తోంది. ప్రపంచంలోనే అత్యధిక టీఈయూ (ఇరవై అడుగుల సమానమైన యూనిట్) సామర్థ్యం కలిగిన ఎంఎస్‌సీ ఇరినా, ఏకంగా 24,346 టీఈయూల కంటైనర్లను మోసుకెళ్లగలదు. ఇది ప్రపంచ షిప్పింగ్ రంగంలో ఈ నౌకను ఒక శక్తివంతమైనదిగా నిలబెడుతోంది. ఈ నౌక పొడవు 399.9 మీటర్లు కాగా, వెడల్పు 61.3 మీటర్లు. అంటే, ఒక సాధారణ ఫిఫా ఫుట్‌బాల్ మైదానం కంటే దాదాపు నాలుగు రెట్లు పెద్దది. ఆసియా, యూరప్ మధ్య పెద్ద మొత్తంలో కంటైనర్ల రవాణాను సులభతరం చేయడానికి ప్రత్యేకంగా రూపొందించబడిన ఎంఎస్‌సీ ఇరినా, వాణిజ్య మార్గాలను, లాజిస్టిక్స్ సామర్థ్యాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. మే 2వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా జాతికి అంకితం చేయబడిన ఈ ఓడరేవుకు, ఎంఎస్‌సీ ఇరినా వంటి భారీ నౌక రాక ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది. అదానీ పోర్ట్స్ అండ్ ఎస్ఈజెడ్ లిమిటెడ్ అభివృద్ధి చేసి, నిర్వహిస్తున్న ఈ పోర్టుకు ఇటీవలే ఎంఎస్‌సీ తుర్కియే, ఎంఎస్‌సీ మిచెల్ కాపెల్లిని వంటి ఇతర ఐకాన్-క్లాస్ నౌకలు కూడా వచ్చాయి. దీంతో సముద్ర వాణిజ్యంలో ఈ పోర్టు ఒక కీలక కేంద్రంగా తన ఖ్యాతిని మరింత పటిష్టం చేసుకుంటోంది.

# హైకోర్టును ఆశ్రయించిన ఆర్సీబీ

ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) యాజమాన్యం కర్ణాటక హైకోర్టును ఆశ్రయించింది. ఈ దుర్ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. తమను ఈ కేసులో తప్పుగా ఇరికించారని ఆర్సీబీ, రాయల్ ఛాలెంజర్స్ స్పోర్ట్స్ లిమిటెడ్ (ఆర్‌సీఎస్ఎల్) తరపు న్యాయవాది కోర్టుకు విన్నవించారు. తమపై దాఖలైన కేసును రద్దు చేయాలని న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. ఆర్సీబీతో పాటు, ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ కూడా తమపై నమోదైన కేసుకు వ్యతిరేకంగా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఐపీఎల్‌లో ఆర్సీబీ విజయం సాధించిన అనంతరం చిన్నస్వామి స్టేడియం వద్ద ఏర్పాటు చేసిన సంబరాల్లో అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు. ఈ క్రమంలో జరిగిన తొక్కిసలాట పెను విషాదానికి దారితీసింది. ఈ ఘటనలో 11 మంది మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ దుర్ఘటనపై సమాచార హక్కు కార్యకర్త స్నేహమయి కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కబ్బన్ పార్క్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆర్సీబీ యాజమాన్యం, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్ నెట్‌వర్క్స్, కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ (కేఎస్‌సీఏ) సహా తొక్కిసలాటకు సంబంధం ఉన్నట్లు భావిస్తున్న పలువురిపై కేసు నమోదు చేసినట్లు సమాచారం.

# పెరుగుతున్న కరోనా కేసులు

మొదటిపేజీ తరువాయి

మరణాలు నమోదుకాలేదు.. ఆదివారం మాత్రం ఆరు మరణాలు నమోదయ్యాయి. కేరళలో 144 కొత్త కేసులు నమోదయ్యాయి.. గుజరాత్, పశ్చిమ బెంగాల్ వరుసగా 105, 71 కేసులతో ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. జనవరి 1, 2025 నుండి దేశంలో ఇప్పటివరకు కోవిడ్-19 కారణంగా మొత్తం 65 మరణాలు సంభవించాయి. గత 24 గంటల్లో 753 మంది కోవిడ్-19 నుంచి కోలుకున్నారు. కేరళ, ఢిల్లీ, గుజరాత్, బెంగాల్, కర్నాటకలో కొవిడ్ కేసులు రోజు రోజుకు పెరుగుతున్నాయి. ఇప్పటివరకు 6861 మంది డిశ్చార్జ్ అయ్యారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్‌లో ఇచ్చిన గణాంకాల ప్రకారం.. కేరళ 1957, గుజరాత్‌లో మొత్తం 980, ఢిల్లీ 728, ఆంధ్రప్రదేశ్ 85, తెలంగాణ 9 లో కరోనా కేసులు ఉన్నాయి. ఇదిలాఉంటే.. గుజరాత్ లోని అహ్మదాబాద్‌లో 16 ఏళ్ల బాలిక కరోనాతో మరణించింది. రెమ్‌డెసివిర్, టోసిలిజుమాబ్ ఇచ్చిన తర్వాత కూడా ప్రాణాలు దక్కలేదు.. ఆ బాలిక జూన్ 4 నుండి సోలా ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. కరోనాతో చాలా కాలంగా చికిత్స పొందుతున్న ఆ బాలిక మరణించడంతో ఆమె కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది.

# ప్రజాసమస్యల పరిష్కారం కోసం

మొదటిపేజీ తరువాయి

సూచన మేరకు ప్రతిరోజు ఇద్దరు ప్రజా ప్రతినిధులు అందుబాటులో ఉండేలా కార్యక్రమాలు చేపట్టనున్నారు. గాంధీ భవన్‌లో జూన్ 10వ తేదీ నుంచి ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నాం 1 గంట వరకు అందుబాటులో ఇద్దరు కార్పొరేషన్ చైర్మన్లు ఉండనున్నారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను ప్రభుత్వంతో పరిష్కరించేందుకు కార్పొరేషన్ చైర్మన్లు కృషి చేయనున్నారు. ఆ తర్వాత ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధులు కూడా వరుసగా జూన్ 10వ తేదీ నుంచి ప్రతి రోజూ ఇద్దరు చొప్పున గాంధీ భవన్‌లో అందుబాటులో ఉంటారని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. రేపటి(మంగళవారం) నుంచి ప్రజా వినియోగ కార్యక్రమం ప్రారంభం కానుంది. రేపటి కార్యక్రమానికి వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా, మాజీ ఎంపీ కాసుల బాలరాజు హాజరుకానున్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సూచనల మేరకు ఈ కార్యాచరణ చేపట్టారు. ఇప్పటికే మంత్రులతో 'ముఖాముఖి' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# రికార్డ్ స్థాయిలో యాసంగి ధాన్యం కొనుగోళ్లు

మొదటిపేజీ తరువాయి

పెట్టుకొని అదనంగా 1,344 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికా బద్దంగా వ్యవహరించి కొనుగోలు ప్రక్రియను చేపట్టిందని ఆయన తెలిపారు. 2023 యాసంగి సీజన్ లో నాటి ప్రభుత్వం 7,034 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి జూన్ 8 నాటికి 59 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తే ప్రస్తుత ప్రభుత్వం అదే యాసంగి సీజన్ లో 8,378 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి 72 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు ఆయన వివరించారు. అదే విదంగా ధాన్యం కొనుగోలు చేసిన 12.33 లక్షల మంది రైతాంగానికి ప్రస్తుత ప్రభుత్వం 15,121 కోట్ల రూపాయలను చెల్లించామన్నారు.అదే గత యాసంగి సీజన్ లో అప్పటి ప్రభుత్వం 9.81 లక్షల మంది రైతుల దగ్గర ధాన్యాన్ని కొనుగోలు చేసి 5,982 కోట్లు చెల్లించిందన్నారు.చెల్లింపులలో కూడా బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో యాసంగి సీజన్ లో జూన్ 8 నాటికి కొనుగోలు చేసిన ధాన్యానికి ప్రస్తుత ప్రభుత్వం 9,139 కోట్లు అధికంగా చెల్లించామన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలు కూడా 2023 యాసంగి సీజన్ తో పోల్చుకుంటే అదనంగా 1,344 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం బాసటగా నిలబడిందన్నారు.బి.ఆర్.ఎస్ పాలకులు గొప్పగా చెప్పుకునే కాళేశ్వరం నిరుపయోగంగా మారినా కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగం పట్ల అనుసరించిన



విధానాలతో చరిత్రలోనే ముందెన్నడూ లేని రీతిలో రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి చేసుకోవడం వ్యవసాయ చరిత్రలోనే చరిత్రాత్మక ఘట్టంగా నిలిచి పోతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అభివర్ణించారు.

# గంటన్నరగా విచారణ

మొదటిపేజీ తరువాయి

దర్యాప్తు బృందం విచారణ చేసి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేస్తోంది. విచారణ ప్రక్రియను మొత్తాన్ని పోలీసులు వీడియో రికార్డింగ్ పెట్టారు. జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ విచారణ జరుగుతోంది. పోలీసులు అడిగిన ప్రశ్నలకు ప్రభాకర్ రావు స్పందిస్తున్నారా, ఏ మేరకు సమాధానాలు ఇచ్చారో తెలియాల్సి ఉంది.

– ఇప్పటి వరకు సంధించిన ప్రశ్నలివే

1. ఫోన్ ట్యాపింగ్ కేసులో మీరు చెప్పాలనుకుంటున్నారు ?
2. ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదు అయిన వెంటనే మీరు విదేశాలకు ఎందుకు వెళ్లిపోయారు ?
3. కేసు నమోదు అయిందనే సమాచారంతోనే విదేశాలకు పారిపోయారా ?
4. మీరు రాజీనామా చేసిన రోజు హార్డ్ డిస్క్‌లను ధ్వసం చేశారు?
5. ప్రణీత్ రావు మీ ఆదేశాలతోనే హార్డ్ డిస్క్‌లు ధ్వంసం చేసినట్లు చెప్పాడు ? మా దగ్గర స్టేట్‌మెంట్ ఉంది మీరేమంటారు ?
6. స్పెషల్ ఆపరేషన్ టార్గెట్ టీమ్‌ను ఎవరు చెపితే ఏర్పాటు చేశారు ?
7. ఈ టీమ్ ఏర్పాటు గత ప్రభుత్వ పెద్దల ఆదేశాలతోనే ఏర్పాటు చేశారా ?



8. నాలుగు వేలకు పైగా ఫోన్‌లు ట్యాపింగ్ చేసినట్లు ఆధారాలు ఉన్నాయి.. ఈ నెంబర్లు ఎవరు ఇచ్చారు ?

# ప్రభాకర్‌రావు నీచుడు

మొదటిపేజీ తరువాయి

తంతు పూర్తయిందని ఆరోపించారు. విచారణలో ఆయన ఇచ్చిన వాంగ్మూలాన్ని బహిరంగ పరచాలని డిమాండ్ చేశారు. సోమవారం కరీంనగర్ జిల్లా చొప్పదండిలో మంచినీటి సరఫరా పథకానికి సంజయ్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభాకర్‌రావు మామూలోడు కాదని, తనలాంటి అనేక మంది కార్యకర్తల ఉసురుపోసుకున్నాడని అన్నారు. తనతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నేతలు, జడ్జిల ఫోన్లను కూడా ట్యాప్ చేసిన ఘనుడు ప్రభాకర్‌రావు అని మండిపడ్డారు. ఆయన వల్ల అనేక మంది జీవితాలు నాశనమయ్యాయని, ఎన్నో కుటుంబాలు రోడ్డునపడ్డాయని తెలిపారు. భార్యాభర్తల సంభాషణలను కూడా ట్యాప్ చేసిన నీచుడని, ఆయన వల్ల భార్యాభర్తలు కూడా ఫోన్‌లో మాట్లాడుకోలేని దుస్థితి ఏర్పడిందని అన్నారు. ఎవరి ఆదేశం మేరకు ఫోన్ ట్యాపింగ్ చేశారో ప్రజలకు తెలియాలని అన్నారు. ట్యాపింగ్ ఆడియోలను ఎవరికి పంపారు..? వాటిని అడ్డుపెట్టుకుని ఎవరెవరిని బెదిరించారు..? వంటి వివరాలు వెల్లడి కావాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోందని, 18 నెలల్లో ఏ ఒక్క అవినీతి కేసులో కూడా విచారణ ముందుకు



సాగలేదని విమర్శించారు. ఇకనైనా కోర్టులో గట్టిగా వాదనలు వినిపించి, ప్రభాకర్ రావు, ఆయన వెనకున్న సూత్రధారులను దోషులుగా తేల్చాలని సంజయ్ డిమాండ్ చేశారు.

# అలర్ట్.. ఈ ప్రాంతాల్లో వర్షాలే వర్షాలు

కురుస్తున్నాయి.. ఈ తరుణంలో వాతావరణ శాఖ కీలక ప్రకటన జారీ చేసింది.. ద్రోణి ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. మధ్యప్రదేశ్ విదర్భ మీదుగా తెలంగాణ వరకు సగటు సముద్రమట్టం నుండి 0.9 కి మీ ఎత్తులో ద్రోణి ఏర్పడింది. దీంతో పాటు ఉత్తర తమిళనాడు నుంచి అంతర్గత కర్ణాటక మీదుగా దక్షిణ మహారాష్ట్ర వరకు సగటు సముద్రమట్టం నుండి 3.1 నుండి 4.5 కి మీ మధ్యలో మరొక ద్రోణి ఏర్పడిందని.. హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. తెలంగాణలో వీస్తున్న పశ్చిమ – వాయువ్య దిశలో గాలులు వీస్తున్నాయి. వీటి ప్రభావంతో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. మంగళవారం తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు మెరుపులతో గంటకు 40 నుంచి 50

మొదటిపేజీ తరువాయి



కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన మోస్తారు వర్షం కురిసే అవకాశం ఉంది.

# హనీమూన్ మర్డర్... కేసు పరిష్కరించడంలో సహాయపడిన టూర్ గైడ్!

తొలిఅడుగు, న్యూఢిల్లీ : నవ వధువుతో హనీమూన్‌కు వెళ్లిన భర్త దారుణ హత్యకు గురైన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. బాలీవుడ్ క్రైమ్ థ్రిల్లర్‌ను తలపించే ఈ కేసులో అనేక మలుపులు చోటుచేసుకుంటున్నాయి. కిరాయి హంతకులు, వివాహేతర సంబంధం, రక్తపు మరకలతో కూడిన కత్తి వంటి అంశాలు ఈ హత్యోదంతంలో వెలుగులోకి వచ్చాయి. కేవలం వారం రోజుల క్రితమే పెళ్లి చేసుకున్న భార్యే, తన ప్రియుడితో కలిసి ఈ ఘాతుకానికి పాల్పడిందని పోలీసులు అనుమానిస్తున్నారు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన రాజా రఘువంశీ, సోనమ్ దంపతులు మే 21న హనీమూన్ కోసం మేఘాలయలోని షిల్లాంగ్‌కు చేరుకున్నారు. అక్కడ ఓ హోమ్‌స్టేలో దిగారు. మే 22న ద్విచక్ర వాహనాన్ని అద్దెకు తీసుకుని సోహ్రారిమ్‌కు బయలుదేరారు.

## తెలంగాణ ఆత్మగౌరవాన్ని రాహుల్ గాంధీ కాళ్ల కింద పెట్టే ప్రయత్నాలను సహించేది లేదు



**– రాహుల్ గాంధీ దగ్గర ఉద్యోగం చేస్తున్న అని తెలంగాణ సీఎం మాట్లాడటాన్ని ఖండిస్తున్నాం**

తొలి అడుగు, షాద్ నగర్, జూన్ 09 : ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టే విధంగా ఉన్నాయని బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ హెచ్చరించారు రేవంత్ రెడ్డి ఉద్యోగం రాహుల్ గాంధీ దగ్గర చేస్తున్న అనే వ్యాఖ్యతో తెలంగాణ ప్రజల తలవంచే విధంగా మాట్లాడడం బాధాకరం. ఈ రాష్ట్రం ప్రజల పోరాటాల ఫలితంగా ఏర్పడింది ఎవరికైనా భజన చేసే తత్త్వంతో కాదు.. తెలంగాణ ప్రజలు అప్పుడెప్పుడో పేదరికంతో, వివక్షతో, నిర్లక్ష్యంతో పోరాడారు. ఇప్పుడు రాహుల్ గాంధీ పాదాల వద్ద ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టేలా మాట్లాడే నేతలను చూస్తూ ఊరుకోరని వారు హెచ్చరిస్తున్నారు.. రాష్ట్రానికి సమర్థవంతమైన నాయకత్వం అవసరం. కాంగ్రెస్ పార్టీ తమ అధినేతల కోసం రాష్ట్రాన్ని బలిచేయాలనుకుంటే ప్రజలు బలమైన తీర్పు ఇవ్వడమే తథ్యం అవుతుంది.

## డంపింగ్ యార్డ్ రద్దు చేయాలనీ రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం ముందు నిరసన




తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 09 : సిర్సపెల్లి సమీపంలో ఉన్న గుట్టలలో చెత్త నుండి వేరుచేసి విద్యుత్ ఉత్పత్తి పవర్ ప్లాంట్ ప్రైవేటు సహకారంతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తే హుజురాబాద్ 10 గ్రామాల ప్రజలు పలు రకాల వ్యాధులకు గురవుతారని ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని ఈ ప్రాంత ప్రజలు ఇబ్బంది పడే అవకాశం ఉంది ప్రతిరోజు వెయ్యి టన్నుల చెత్తను సేకరించి రెండు మున్సిపల్ కార్పొరేషన్. ఏడు మున్సిపాలిటీ పరిధిలోని చెత్తను హుజురాబాద్ కు లారీల ద్వారా తరలించే కార్యక్రమం ద్వారా ఈ ప్రాంత ప్రజలకు శ్వాసకోశ వ్యాధులు వ్యవసాయం దెబ్బతింటది భూసారాలు దెబ్బతింటాయి భూగర్భ జలాల దెబ్బతింటాయి కిడ్నీ ప్రాబ్లమ్స్ హస్తమా ప్రాబ్లమ్స్ క్యాన్సర్స్ పర్యావరణ దెబ్బతింటది ఇప్పటికీ ప్రాంతం నుంచి బూడిద లారీల ద్వారా రావణుడుతున్నాయి దానికి తోడు డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత ప్రజలు నష్టపోతారు.కాబట్టి ఆయా ప్రాంతంలో మినీ ప్లాంట్ ఏర్పాటు చేస్తే ఆయా ప్రాంతాలకు విద్యుత్తు సప్లై ఏర్పడతాయి ప్రజల నష్టపోకుండా ఉంటారు రవాణా ఖర్చులు కూడా తగ్గుతాయి కాబట్టి ప్రభుత్వం పురాణాల్లోచన చేసి హుజురాబాద్ ప్రాంతంలో ఏర్పాటు చేసే ప్రయత్నాన్ని విరమించుకోవాలని ఇక్కడి ప్రాంత ప్రజల విజ్ఞప్తి నిరసన తెలిపిన హుజురాబాద్ మండల ప్రజలు ప్రజా సంఘాలు రైతు సంఘాలు సిరిసపల్లి గ్రామ ప్రజలు.

## మహిళా అదృశ్యం..

**– ఆచూకీ తెలిస్తే తెలియపరచండి..**



తొలి అడుగు, షాద్ నగర్, జూన్ 09 : షాద్ నగర్ పట్టణంలోని 22వ భగత్ సింగ్ కాలనీకి చెందిన హంసమ్మ (58) శనివారం ఉదయం నుండి కనిపించడం లేదు. చుట్టూ ప్రక్కల గ్రామల్లో వెతికిన ఆచూకీ లభ్యం కావడం తో షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు.ఈ వ్యక్తి కనిపిస్తే షాద్నగర్ పోలీస్ స్టేషన్లో లేదా కింద తెలిపిన తెలుపగలరు..o91 88852 49081..నెంబర్ కి సమాచారం ఇవ్వాలన్నారు

## జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ స్కూల్ ఫీజులపై రాయితీ కల్పించండి




**– రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి జర్నలిస్టుల వినతి పత్రం**
**– విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేసిన టియుడబ్ల్యూజే (ఐజేయు) నాయకులు**

తొలి అడుగు, షాద్ నగర్, జూన్ 09 : జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో రాయితీ కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సలీం, ఉపాధ్యక్షుడు కొనియాల భాస్కర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు చెక్కల శ్రీశైలం, కార్యదర్శి రాఘవేందర్ యాదవ్ (రఘు) తో పాటు కార్యవర్గ సభ్యులు కోరారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి కి టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల పిల్లలు కార్పొరేట్ పాఠశాలల్లో విద్యను అభ్యసించేందుకు గాను ఫీజులు రాయితీ కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో మాదిరిగా ఉన్న ఫీజులో 50% రాయితీ కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని పేర్కొన్నారు. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో విద్యాశాఖ ప్రత్యేక సర్కులర్ ను జారీ చేశారని గుర్తు చేశారు. మరో మూడు రోజుల్లో విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే అవకాశం ఉంది కాబట్టి సంబంధిత విద్యాశాఖ అధికారులు సకాలంలో స్పందించి రాయితీకి సంబంధించిన సర్కులర్ ను జారీ చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర నగర్ నియోజకవర్గ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, వర్కల చందు, ప్రేమ్, డి శ్రీనివాస్, రాజ్ కుమార్, శ్రావణ్, మహేందర్, కలెక్టరేట్ రిపోర్టర్లు ప్రదీప్, పాండు, బాలు, భాస్కర్, పాండురంగ రెడ్డి, పాండు యాదవ్, శ్రీనివాస్, ఇలియాజ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేదవారి సొంత ఇంటి కల సాకారం చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి

**– వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్**






తొలిఅడుగు, కమలాపూర్, జూన్ 09 : కమలాపూర్ మండలం కన్నూర్ గ్రామంలో మంజూరి అయిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పండుగ వాతావరణం లో నిరుపేద లబ్ధిదారుల ఆనందభాష్పాల నడుమ ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు అందించి ముగ్గులు పోసి నిర్మాణాలను ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ తోపాటు వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండపు చరణ్ పటేల్ పుల్లూరి శ్రీనివాసరావు నల్లాని సురేష్ వంటకాల రాజిరెడ్డి తక్కల్లపల్లి అశోక్ రావు అబ్బరవేనా అనిల్ తదితరులు ఈ సందర్భంగా లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు గారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపినారు.

# హుజురాబాద్ లో మినీ స్టేడియం ఏర్పాటు కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ కి వినతి...




BHARATIYA JANATA PARTY
KARIMNAGAR DISTRICT (T.S.)
Gangadi Krishna Reddy
District President
Cell: 9948135956
e-mail: krishnareddyadvocate@gmail.com
Off: 2-10-1686, Chaitanyapuri, Karimnagar. 505 001
తేది: 09-06-2025

తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 09 : హుజురాబాద్ పట్టణంలో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని కోరుతూ బిజెపి జిల్లా శాఖ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, హుజురాబాద్ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యం లో సోమవారం రోజున కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. హుజురాబాద్ లో ఎంతోమంది ప్రతి భావంతులైన క్రీడా కారులు ఉన్నారని, వారికి సరైన మైదానం లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ఈ కేంద్రమంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా గత బిఆర్ఎస్ , నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడి ప్రాంతంలో మినీ స్టేడియం ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చి,ఆ వాగ్దానాన్ని అమలు చేయలేకపోయాయని తెలిపారు. హుజురాబాద్ పట్టణంలో మినీ స్టేడియం ఏర్పాటు కోసం కాలేజీ గ్రౌండ్, హై స్కూల్ గ్రౌండ్ లు అనుకూలంగా ఉన్నాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో ఆ ప్రాంతాల్లో మినీ స్టేడియం ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు హుజురాబాద్ నియోజకవర్గ మండల అధ్యక్షులు రాముల కుమార్ తూర్పాటి రాజు సంపెల్లి సంపత్ రావు కొలగాని రాజు బైరెడ్డి రమణారెడ్డి ర్యాకం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామోత్సవానికి టిడిపి నాయకులు కృష్ణ కిషోర్ రెడ్డి




తొలిఅడుగు, ప్రకాశం జిల్లా, జూన్ 09 : ప్రకాశం జిల్లా రాచర్ల మండలం యడవల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆదివారం జరుగుతున్న గ్రామోత్సవ కార్యక్రమానికి టిడిపి నాయకులు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సోదరులు కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు. బ్రహ్మోత్సవానికి భక్తులు గ్రామస్తులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు స్వప్న



తొలి అడుగు, ఇల్లంతకుంట, జూన్ 09 : వీణవంక మండలం ఘన్ముకుల గ్రామానికి చెందిన గాజుల విజయ దావీదు దంపతుల ప్రథమ పుత్రుడు సురేష్ లావణ్య ల వివాహ మహోత్సవం వీణవంక మండలంలోని దేశాయిపల్లి గ్రామంలోని పి.ఎస్. కె గార్డెన్ ఫంక్షన్ హాల్ లో సోమవారం రోజున అంగరంగ వైభవంగా జరగగా జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు స్వప్న దంపతులు కుటుంబ సమేతంగా హాజరై నూతన వధూవరులైన సురేష్ లావణ్య దంపతులను నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వారి కుటుంబానికి ఏసుప్రభు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరారు.

# ప్రజా ప్రభుత్వం లో పేదవారి సొంత ఇంటి కల సాకారం



**- జమ్మికుంట పట్టాన కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్**

తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 09 : ప్రజా ప్రభుత్వం లో పేదవారి సొంత ఇంటి కల సాకారం చేస్తూ ఈరోజు జమ్మికుంట మున్సిపాలిటీలోని 8వ వార్డు 22వ వార్డు లలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియలో భాగంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబు, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ కు జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పక్షాన ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక, శివకుమార్ గౌడ్, మాజీ కౌన్సిలర్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నగంటి మల్లయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎండి సజ్జు గుల్లి ప్రతాప్, చెంచల శ్రీనివాస్, మొలుగూరి రమేష్, యాట్ల అశోక్, పాతకాల ప్రవీణ్, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి ఆపరేషన్లు

తొలి అడుగు, ఇల్లంతకుంట, జూన్ 09 : కంటి పొరల సమస్యలతో బాధపడే వృద్ధుల ఆపరేషన్ కోసం ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసి డాక్టర్ వారి కంటిని పరీక్షించి వారిని కరీంనగర్ లోని చెల్మెడ ఆనందరావు ఆస్పత్రికి తీసుకువెళ్లి వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయించడం జరుగుతుంది. అలాగే ఆపరేషన్ అనంతరం వారికి కంటి అద్దాలు, మందులు ఉచితంగానే ఇవ్వబడును. పేషెంట్ కు పేషెంట్ తో వచ్చే వారికి కూడా భోజనం పాలు బ్రెడ్, పండ్లు ,కంటి ఆపరేషన్ చేయించుకునే వారికోసం ఉచిత సావకార్యం కలదు తేదీ 12/6/2025 గురువారం రోజున బస్సు జమ్మికుంట నుండి మొగుళ్ల పెల్లి మండలం మీదుగా చిట్యాలకు, చిట్యాల నుండి రేగొండ మీదుగా భూపాలపల్లికి,భూపాలపల్లి నుండి కాటారం మీదుగా కరీంనగర్ వెళ్తుంది కావున దీనిని గమనించి ఆపరేషన్ చేయించుకోవాలని అనుకునేవారు ఈ ఫోన్ నెంబర్ ను 9440903023 సంప్రదించగలరు. వెంట తీసుకరావాల్సినవి ఆధార్ కార్డ్ కలర్ జిరాక్స్ లు (3) కలర్ ఫోటో లు(3)ఆపరేషన్ చేయించుకునే వారు మూడు రోజుల ముందు నుండి మద్యపానం తాగడం మానేయాలి.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించండి.

**- మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గందె రాధికా శ్రీనివాస్ పిలుపు.**






తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 09 : హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నేడు బడి బాటలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గందె రాధికా శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో సుశిక్షితులైన, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని అన్నిరకాల వసతులు ఉన్నాయని తెలిపారు. హుజురాబాద్ ప్రభుత్వ పాఠశాల గా ఎంపిక కాబడి 99 సంవత్సరాలనుండి ఎందరెందరినో ఉన్నతులుగా తీర్చిదిద్దిందని తెలిపారు. పాఠశాల సువిశాలమైన క్రీడా మైదానము, సైన్స్ ల్యాబ్, అటల్ టింకరింగ్ బోర్డ్స్, డిజిటల్ క్లాస్ రూమ్స్, విటమిన్ గార్డెన్, వంటి అన్ని అధునాతన వసతులతో బోధన జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తెలిపారు. ఫ్రీ టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, మధ్యాహ్న భోజనం, షూస్, రాగి జావా అందిస్తున్నామన్నారు. అంతేకాకుండా ప్రతి అకాడమిక్ ఇయర్ సాంస్కృతిక కార్యక్రమాలు, విజ్ఞాన యాత్రలు, ట్విన్నింగ్ ట్రిప్స్, పోటీ పరీక్షలు, బాలికలకు కరాటే శిక్షణ నిర్వహిస్తున్నారని తెలిపారు. హాకీ, కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం కలదనీ, అందుచేత పీఎం ప్రభు ఉన్నత పాఠశాలలో 1 నుండి 10 తరగతుల వరకు విద్యార్థినీ, విద్యార్థులను చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, హెచ్ డబ్ల్యు వో తదితరులు పాల్గొన్నారు.

# మంత్రివర్గ విస్తరణ చేస్తున్న ప్రభుత్వం విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి నియమించేనా



తొలిఅడుగు, ఇల్లంతకుంట, జూన్ 09 : బీఆర్ఎస్వీ విద్యార్థి విభాగం తరపున మంత్రివర్గంలో విద్యాశాఖకు మంత్రి నియమించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి హరీష్ వర్మ అప్పని మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం నర గడుస్తున్న విద్యాశాఖకు మంత్రి నియమించకపోవడం సిగ్గుచేటని ఇప్పటికైనా ఈ మంత్రివర్గ విస్తరణ లో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి ని నియమించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టాలని అధికారంలోకి రావడం కోసం అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన నెలరోజుల్లో లోపే మొదటి సంతకం పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం కోసం సంతకం పెడతానని చెప్పి నేటికీ కూడా విడుదల చేయకపోవడం సిగ్గుచేటని ఇప్పటికైనా పెండింగ్లో ఉన్నటువంటి 6000వేల ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది అంతేకాదు ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసే దిశగా పాలన కొనసాగుతుందని విద్య హక్కు చట్టాన్ని అమలు చేసి నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశగా ప్రవేట్ విద్యాసంస్థలలో 25% నిరుపేద విద్యార్థులకు విద్యను అందించే విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్ టిఆర్ఎస్వి నాయకులు వోలాల శ్రీకాంత్ గౌడ్, చింతల కౌశిక్, కాట్రేవుల అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు వద్దు ప్రభుత్వ పాఠశాలలే ముద్దు

**- షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్.**

**- ఫరూక్ నగర్ మండలంలో గ్రామ గ్రామాన బడిబాట కార్యక్రమం.**

**- ఎంఈఓ టి.మనోహర్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా కొనసాగుతున్న బడిబాట కార్యక్రమం.**

తొలి అడుగు, షాద్ నగర్, జూన్ 09 : ప్రైవేటు పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలే ముద్దు అని షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు సోమవారం నాడు ఫరూక్ నగర్ మండల విద్యాధికారి టి. మనోహర్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బడిబాట కార్యక్రమం జీపు జాతను జెండా ఊపి ప్రారంభించారు అనంతరం లింగారెడ్డి గూడ గ్రామంలో బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు లింగారెడ్డిగూడెం ప్రభుత్వ పాఠశాలలో 7 మంది విద్యార్థులు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మండల విద్యాధికారి టి.మనోహర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చేరారు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇప్పటికే ఈ నెల ఆరోవ తేదీ నుండి ప్రారంభమైన బడిబాట కార్యక్రమాన్ని ఫరూక్ నగర్ మండలంలోని గ్రామ గ్రామాన కొనసాగిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న తల్లిదండ్రులలో చైతన్యం తెస్తూ వారి పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే కార్యక్రమాన్ని ఒక యజ్ఞం లాగా కొనసాగిస్తున్నారు మండల ఎంఈఓ టి. మనోహర్ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను పొందేందుకు కృషి చేయాలన్నారు ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని ప్రభుత్వ పాఠశాలల్లో తమ చదువులు కొనసాగిస్తూ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో ఫరూఖ్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు లింగారెడ్డిగూడ అశోక్ ఉపాధ్యాయులు నర్సింలు గౌడ్, చంద్రశేఖర్, ఇంకా బాలయ్య వెంకటయ్య కృష్ణ శ్రీధర్ రెడ్డి తిరుమలయ్య రాజు తావుర్యా నాయక్ పతాంజలి సత్యం సురేష్ గౌడ్ సురేందర్ భాగ్యమ్మ మెగాబాయ్ శాంతాబాయ్ సీఆర్పీలు ఉష రాధాకృష్ణ పాండు నాగమణి రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు..



తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం

చుట్టుముడుతున్న యుద్ధాగ్ని జ్వాలలు


రష్యాతో భారత్ తన సంబంధాలు తెంచుకోవాలని చెప్పడం ద్వారా అమెరికా దాదాపుగా భారత్‌ను హెచ్చరించినట్లుగానే భావించాలి. అమెరికా వాణిజ్య కార్యదర్శి లుత్నిక్ మాటలు డొనాల్డ్ ట్రంప్ మాటలుగానే భావించాలి. రష్యా వద్ద ఆయుధాలు కొనుగోలు చేయడం వాషింగ్టన్‌ను వ్యతిరేకించడమేనన్న అమెరికా వ్యాఖ్యలు అనుచితం. అమెరికా తన ఆర్థిక దివాళాకోరుతనాన్ని ట్రేడ్ డీల్స్ ద్వారా తేటతెల్లం చేస్తున్నది. భారత్‌పై ప్రతీకార సుంకాలను విధిస్తూ ఇబ్బందిపెట్టాలని చూసిన ట్రంప్‌కు భారత్ కూడా ప్రతీకార సుంకాలతోనే గుణపాఠం నేర్పడానికి సంసిద్ధమైనది. చిరకాల మిత్రులైన భారత్– రష్యాలను విడదీయాలనే దుర్మార్గమైన ఆలోచనకు అమెరికా స్వస్తి చెప్పాలి. ఉగ్రమూకలకు స్వర్గధామమైన పాకిస్తాన్ పట్ల అమెరికా ఉదార స్వభావాన్ని ప్రదర్శించడం సిగ్గుచేటు. ఇటీవల పుతిన్– అజిత్ దోవల్ మధ్య జరిగిన సంభాషణలు అమెరికాకే కాకుండా చైనా, పాక్, బ్రిటన్‌లకు వెన్నులో వణుకు పుట్టించాయి.ఒక వైపు అమెరికా, బ్రిటన్ మరికొన్ని యూరప్ దేశాలు రష్యాకు వ్యతిరేకంగా ఉక్రెయిన్‌కు భారీగా ఆయుధాలను సరఫరా చేస్తున్నాయి. ఉగ్రవాదులను పెంచి పోషిస్తూ, భారత్‌లో మారణహోమం సృష్టిస్తున్న పాక్‌ను మందలించకుండా భారత్‌లో ఉగ్రవాద కార్యకలాపాల (%వతీతీశీతీఱర్ ఖషీఱజఱ–ఱవం%) కు వెన్నుదన్నుగా నిలుస్తున్న పాక్‌ను ఎదిరించేందుకు రష్యాతో ఆయుధ ఒప్పందం కుదుర్చుకుంటున్న భారత్‌పై ఈర్ష్యాద్వేషాలను ప్రదర్శిస్తున్న అమెరికా వైఖరి అసమంజసం. పాక్ ఆక్రమిత కశ్మీర్ ఎంతో అందమైన ప్రాంతం. ఉగ్రవాదులతో, జిహాదీ శిక్షణలో ఎలాంటి అభివృద్ధి సాధించకుండా పిఒకె నిస్తేజంగా మారిపోయింది. పిఒకె ప్రజలకు తినడానికి తిండిలేదు. విద్య, ఉపాధి అవకాశాలు లేవు. భారత్‌లోని జమ్మూ కశ్మీర్ ఇందుకు విరుద్ధం.కశ్మీర్ ప్రజలు టూరిజంతో ఉపాధి అవకాశాలు పొందుతున్నారు.

ఉగ్రవాదం వలన జీవితాలు ఎంత దుర్భరంగా మారతాయో అక్కడ ప్రజలకు అర్థమైనది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత కొంత కాలం అలజడులు చెలరేగినా అక్కడ జరుగుతున్న ఆర్థిక కార్యకలాపాలు కశ్మీర్ ప్రజల్లో మార్పును తెచ్చిన మాట కాదనలేని సత్యం. ఎవరో కొద్ది మంది చేసే పనుల వలన కశ్మీర్‌లో ఏదో జరిగిపోతుందనుకోవడం విడ్డూరం. జమ్మూకశ్మీర్‌లో జరుగుతున్న అభివృద్ధిని గమనించిన తరువాత పాక్ ఆక్రమిత కశ్మీర్ ప్రజలు కూడా భారత్‌లో విలీనం కావాలని కోరుకుంటున్నారు. జై శంకర్, యోగి ఆదిత్యనాథ్, రాజ్ నాథ్ సింగ్ వంటి వారు పిఒకె స్వాధీనం గురించి ఇదివరకే తమ అభిప్రాయాలను కుండబద్దలు గొట్టినట్టు చెప్పారు. పిఒకెను భారత్ స్వాధీనం చేసుకుంటుందా? ఇందుకు చైనా, అమెరికాలు అభ్యంతరం చెప్పి, పాక్‌కు ఆయుధాలు సరఫరా చేసి భారత్‌పై యుద్ధానికి ప్రేరేపిస్తాయా? అనే విషయం తేలాలి. రష్యా– ఉక్రెయిన్ల మధ్య గత మూడున్నర సంవత్సరాలుగా కొనసాగుతున్న యుద్ధాన్ని ఆపడం అమెరికాకు చేతకాలేదు. పైగా ట్రంప్‌ను జెలెన్‌స్కీ ప్రత్యక్షంగానే విమర్శించిన విషయం మరవలేం. తన మద్దతు లేకపోతే ఉక్రెయిన్ యుద్ధం చేయలేదని డాంబికాలు పలికిన అమెరికాను సవాల్ చేస్తూ, మునుపెన్నడూ లేని విధంగా రష్యాపై ఉక్రెయిన్ స్పైడర్ వెబ్ ఆపరేషన్‌ను చేపట్టి రష్యాను భయపడేలా చేసింది.రష్యాలోని కీలకమైన క్రిమియా బ్రిడ్జిని ఉక్రెయిన్ కూల్చింది. 41 యుద్ధ విమానాలు, ఒక బ్రిడ్జిని ధ్వంసం చేసి పటిష్టమైన రక్షణ వ్యవస్థ కలిగిన రష్యాకు సవాల్ విసిరిన ఉక్రెయిన్‌కు నాటో దేశాలు సహకారం అందించడం వలన జరిగే మహావిలయాన్ని ఊహించగలమా?రష్యా కూడా ఉక్రెయిన్‌కు చెందిన వందలాది మంది సైనికులను హతమార్చినట్టు ప్రకటించుకుంది. ఉక్రెయిన్ దాడులకు ప్రతీకారం తీర్చుకుంటామని రష్యా చేసిన హెచ్చరిక ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందో చెప్పలేం.

రష్యాకు యుద్ధంలో సహాయం చేయడానికి ఉత్తర కొరియా సంసిద్ధత వ్యక్తం చేసింది. వేలాది సైన్యం, ఆయుధాలతో కిమ్ రష్యాకు అండగా ఉండబోతున్నారు. ఉక్రెయిన్ రష్యాపై ఆకస్మికంగా దాడి చేసి ఎయిర్‌బేస్‌లను ధ్వంసం చేయడం అవాంఛనీయ పరిణామంగా భావించాలి. అహం దెబ్బతిన్న రష్యా ఉక్రెయిన్‌పై భారీ స్థాయిలో విరుచుకుపడడానికి సిదంగా ఉంది. రష్యా రిటాలియేషన్ ఏ స్థాయిలో ఉంటుందో ఊహించలేం. ఈ పరిణామాల వలన అమెరికా, నాటో దేశాలు ఉక్రెయిన్ పక్షాన నిలబడి భారీ యుద్ధానికి తెరతీసే అవకాశముంది. రష్యా– ఉక్రెయిన్ యుద్ధం ముగింపు దశకు చేరుకుందని అందరూ భావిస్తున్న తరుణంలో అనుకోని విధమైన మలుపులు తిరుగుతూ ప్రపంచాన్ని భయానకమైన వాతావరణంలోకి నెట్టింది. ఉక్రెయిన్‌పై ప్రతీకారం తీర్చుకుంటామని రష్యా అధ్యక్షుడు పుతిన్ ట్రంప్‌కు స్పష్టం చేసారు. ఎక్స్ ద్వారా ట్రంప్ ఈ విషయాన్ని తేల్చిచెప్పారు. భారత్ –రష్యా సంబంధాలను అమెరికా జీర్ణించుకోలేకపోతున్నది. భారత దేశానికి అంతర్జాతీయంగా అన్నివిధాలుగా సహకరిస్తున్న ఏకైక విశ్వసనీయమైన దేశం రష్యా. అలాంటి రష్యాకు మన దేశం ఎంతో రుణపడి ఉంది. 1971లో జరిగిన ఇండో– పాక్ యుద్ధంలో అమెరికా, బ్రిటన్ వంటి దేశాలు పాకిస్తాన్‌కు మద్దతు తెలిపినా, అప్పటి సోవియట్ యూనియన్ భారత్‌కు అన్ని విధాలా సాయంచేసి నిజమైన స్నేహానికి నిర్వచనం చెప్పింది. అప్పటి సోవియట్ యూనియన్ నుంచి నేటి రష్యా వరకు భారత్‌కు వెన్నంటి ఉన్న మిత్ర దేశంతో భారత్‌ను వేరుచేయాలని అమెరికా విఫల ప్రయత్నాలు చేస్తున్నది. ఆసియా, ఐరోపా ఖండాల్లో విస్తరించి ఉన్న రష్యా ఒకప్పటి సోవియట్ యూనియన్‌లో ఒక భాగం. కొన్ని దేశాల కుట్రల వలన, మిఖాయిల్ గోర్బచేవ్ విధానాల వలన ఎంతో ఖ్యాతి గాంచిన సోవియట్ యూనియన్ విడిపోయింది. 15 కామన్ వెల్త్ ఇండిపెండెంట్ స్టేట్స్‌లో రష్యా ఒక కీలకమైన దేశం.

# ప్రభుత్వం పాఠశాలల విలీనం మానుకోవాలి

తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 09 : కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల కేంద్రములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు)లో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జమ్మికుంట మండల శాఖ ఆధ్వర్యంలో డీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు వేణుమాధవ్ అధ్యక్షతన సెలవు నిబంధనలు మరియు ప్రభుత్వ ఉత్తర్వుల మీద అవగాహనా సదస్సు ఏర్పాటు చేయనైనది. ఈ సదస్సులో పాఠశాల నిర్వహణపై రాష్ట్ర పూర్వ అధ్యక్షులు రఘుశంకర్ రెడ్డి మాట్లాడారు. సెలవు నిబంధనలు మరియు ప్రభుత్వ ఉత్తర్వుల మీద రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజిరెడ్డి సంపూర్ణ అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలను మూసివేత దిశగా ఆలోచనలు చేస్తున్న ప్రభుత్వం అందులో భాగంగానే పాఠశాలలను కుదించాలనే కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివేది నిరుపేద ఎస్.సి, ఎస్.టి , బలహీన వర్గాలకు చెందిన పిల్లలని వారికి సమానమైన, నాణ్యమైన విద్యను అందించడం ప్రభుత్వ బాధ్యత అని అందుకోసం ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఐదుతరగదులతో పాటు ఐదుగురు టీచర్లను నిరమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి, ప్రధాన కార్యదర్శి రాంమోహన్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శులు తిరుపతి, చక్రధర్, జమ్మికుంట మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ , ఇల్లందకుంట అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సంపత్, వేణు మరియు రాగిణి, లహరి అనూష , ప్రవీణ, హరీష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



– డీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. రాజిరెడ్డి

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన కమలాపూర్ ఏఎంసీ చైర్మన్

తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 09 : కమలాపూర్ మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, ఎంపీడీవో గుండె బాబు.........కమలాపూర్ మండలంలోని కమలాపూర్ మండల కేంద్రంలో 350 డబుల్ బెడ్ రూమ్ గృహములు గూడూరు గ్రామంలో 50 గృహములు మర్రిపల్లి గూడెంలో 50 గృహములు ఎనిమిది సంవత్సరాల క్రితం%దీ=ా% ప్రభుత్వం ప్రారంభించి పూర్తి చేయకుండా అసంపూర్తిగా మధ్యలోనే వదిలివేయడం జరిగింది ఇందులో 30 డబుల్ బెడ్ రూమ్ గృహములు ప్రెస్ మిత్రులకు కూడా కేటాయించడం జరిగింది. దీనిపై హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఓడితల ప్రణవ్ బాబు స్పందించి ఇల్లు లేని నిరుపేదలకు త్వరితగతన డబుల్ బెడ్రూంలో అందించాలనేటువంటి లక్ష్యంతో రాష్ట్ర గృహ నిర్మాణాశాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తో హనుమకొండ జిల్లా కలెక్టర్ తో మాట్లాడడం జరిగింది. డబల్ బెడ్ రూమ్ లకు సంబంధించి పెండింగు ఉన్నటువంటి శానిటరీ ఎలక్ట్రిసిటీ వాటర్ సప్లై తదితర పనులు త్వరితగతన పూర్తి చేయుటకు జిల్లా కలెక్టర్ చే చర్యలు తీసుకోబడి, పనులు పూర్తి కాపాడుతున్నవి. అతి త్వరలో డబుల్ బెడ్ రూమ్ పనులు పూర్తిచేసి అర్హులైన పేదలకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అందించబోతుందని తెలియజేయుచున్నాము ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వాణి జిఎస్ఎల్ అధ్యక్షులు కంభంపాటి ప్రసాద్ గూడెపు మొగులయ్య కూచన నర్సింగం తదితరులు పాల్గొన్నారు.


– ఝాన్సీ రాణి రవీందర్


# నృత్యాంజలి కూచిపూడి భరతనాట్యం ఇనిస్ట్యూట్ ఆధ్వర్యంలో వేసవి శిక్షణా శిబిరం ముగింపు ఉత్సవాలు





తొలి అడుగు, షాద్ నగర్, జూన్ 09 : రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో శివ మారుతి దేవాలయంలో నృత్యాంజలి కూచిపూడి భరతనాట్యం ఇనిస్ట్యూట్ ఆధ్వర్యంలో కూచిపూడి , భరతనాట్యం వేసవి శిక్షణా శిబిరాన్ని నిర్వహించారు.. ఈ శిబిరం గత 41 రోజులుగా వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ముగింపు సందర్భంగా నాట్య గురువు సరోజా చంద్రలేఖ మరియు స్థానిక కూచిపూడి గురువైన రాగ్ని శర్మ ఆధ్వర్యంలో అశేష జనవాహిని మధ్యన శిక్షణ పొందిన చిన్నారుల చేత నృత్యా రూపాలను చూపర్లను మంత్రముగ్ధుల ను చేసింది. మొత్తం 60 కళా రూపాలను ప్రదర్శించారు. వేసవి శిక్షణా లో పాల్గొన్న వారికి మెమెంటో, పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమానికి అతిధులుగా దేవాలయ అధ్యక్షులు లష్కర్ ఆంజనేయులు గుప్తా, ప్రముఖ పౌల్ట్రీ వ్యాపార వేత్త పాతూరి వెంకటరావు , విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు రమేష్, టీవీ రంగయ్య, రంగనాథం, చెంది మహేందర్ రెడ్డి, ఠాగూర్ స్కూల్ వ్యవస్థాపకులు ఎన్ కె రాజేంద్రప్రసాద్, రిటైర్ డిప్యూటీ ఎమ్మార్వో రామారావు, కార్మిక నేత పినపాక ప్రభాకర్, శివ మాస్టర్, వ్యాఖ్యాతగా హరీష్ శర్మ పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ సంప్రదాయ కళలు అయిన కూచిపూడి, భరతనాట్యం లాంటి వాటిని కాపాడే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమ నిర్వాహులను ప్రత్యేకంగా అభినందించారు. శివ మారుతి దేవాలయంలో పురోహితులుగా ఉన్న రవి శర్మ తన కుమార్తె రాగిని శర్మ కు ఈ నాట్యాన్ని నేర్పి ఎన్ని అవార్డులు అందుకున్న రాగిని ఈ రోజు ఈ కార్యక్రమం నిర్వహించటం సంతోష దాయకం అన్నారు.. ఈ కార్యక్రమాన్ని భుజాన వేసుకుని రాగిణికి వెన్నుదన్నుగా ఉండి ఆర్థికంగా కోడా భరించిన రవిశర్మాకు అభినందనలు తెలిపారు. అనంతరం రవిశర్మ దంపతులు అతిధులను సన్మానించారు. రాగిని శర్మను అతిథులు ఘణాంగా సత్కరించడం జరిగింది. కార్యక్రమం ముగిసిన తరువాత అందరికీ రవి శర్మ దంపతులు ఆల్పా హారాణి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ పట్టణ ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు వారం వారం కూచిపూడి భరతనాట్యం క్లాసులు ఉంటాయని రాగిణి శర్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు కలలను ప్రోత్సహించే ఉద్దేశం చేతనే ఇలాంటి కార్యక్రమాలను మునుముందు మరిన్ని ఏర్పాటు చేస్తామని రాగ్ని శర్మ పేర్కొన్నారు..

## తాసిల్దారు మెమోరండం అందజేసిన అశ్వాపురం మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు



తొలిఅడుగు, మణుగూరు, జూన్ 09 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఉన్నటువంటి తాసిల్దార్ కార్యాలయం నందు ధర్నా కార్యక్రమం నిర్వహించి మెమొరండం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా కోడి అమరేందర్ యాదవ్ మాట్లాడుతూ స్వతంత్ర కాలం నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక్కటంటే ఒక్కటి కూడా సాగునీటి ప్రాజెక్టులు లేవు కానీ తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలో అశ్వాపురం మండలం అమ్మగారి పల్లి వద్ద సీతారామ ప్రాజెక్టు,సీతమ్మ సాగర్ ఎత్తిపోతల పథకం నెలకొల్పినారు దాదాపు 90% పనులను కూడా పూర్తి చేసినారు,అమలు గాని హామీలు ఇచ్చి గద్దెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత సంవత్సరం అంగు ఆర్భాటాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీతారామ ప్రాజెక్టును ప్రారంభించినారు ప్రాజెక్టు నెలకొల్పినదేమో భద్రాది కొత్తగూడెం జిల్లాలో కానీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు మాత్రం ముందుగా సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఖమ్మం జిల్లాకు తరలించుకొని పోవుచున్నారు ఖమ్మం జిల్లాకు సాగునీరు ఇవ్వడం సరైనదే కానీ భద్రాది కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల రైతాంగానికి సాగునీటి ఇవ్వకపోవడం మాత్రం దుర్మార్గం ఇప్పటికైనా ఈ ప్రభుత్వం మేల్కొని భద్రాద్రి జిల్లాకు సాగునీలు అందించవలసిందిగా రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది అలాగే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచిన అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు 13 హామీలు చేస్తామని చెప్పి గ్యారెంటీ కార్డుల పేరుతో గద్దెక్కని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు కాకపోగా సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నది ఇకనైనా ఈ ప్రభుత్వం మేల్కొని ఆరు గ్యారెంటీలలోని 13 హామీలు తక్షణమే అమలు చేయవలసిందిగా ప్రధాన ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాము. 6 గ్యారంటీలు అమలు చేసే వరకు జిల్లాలో మంత్రుల పర్యటన అడ్డుకుంటామని బిఆర్ఎస్ పార్టీ సామాన్య ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుందని ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి,నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్ కుమార్,అశ్వాపురం మాజీ ఉపసర్పంచ్ భూక్య చందూలాల్,నెలపట్ల సత్యనారాయణరెడ్డి చిలక వెంకట రామయ్య, గొర్రెముచ్చు వెంకటరమణ,తూము రాఘవులు, మామిళ్ళ రాము,తాటి ఈశ్వర్,మిట్ట కంటి సురేందర్ రెడ్డి,చల్లా రాజు,మందా హుస్సేన్,భగవతపు సతీష్,శివారపు డాక్టర్ బాబు,ఎం డి జీలని,తోకల వెంకటేశ్వర్లు,పిట్టా చంటి,సందీప్,కలవ శాంసన్,మేకల భాస్కర్ తదితర యువజన నాయకులు పాల్గొన్నారు.

## భద్రాచల తలంబ్రాలు చాలా విశిష్టమైనవి



- తలంబ్రాలు అందుకోవడం మా అదృష్టమన్న భక్తులు
- రామకోటి రామరాజును ఘనంగా సన్మానించిన ఆలయకమిటీ

తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 09 : సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లోని పార్థివేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం నాడు భద్రాచల రామయ్య ముత్యాల తలంబ్రాల పంపిణీ శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు తలంబ్రాల విశిష్టత వాటి పవిత్రత తెలియజేసి భక్తులందరికి అందజేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ భద్రాచలం రామయ్య కల్యానానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 250కిలోల గోటి తలంబ్రాలు అందించామన్నారు. భక్తికీమెచ్చి తిరిగి 100కిలోల తలంబ్రాలు అందించారన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గోటి తలంబ్రాల్లో పాల్గొన్న వారికి అందిస్తున్నామన్నారు. తలంబ్రాలు అందుకోవడం మా అదృష్టం అని ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు తుమ్మ శ్రీనివాస్, ప్రొద్దుటూరి భాస్కర్, మెతుకు నర్సింలు, గంగిశెట్టి భాస్కర్, చంద రమేష్, బాలేష్, నర్సింలు పాల్గొన్నారు.

## నిఖార్సయిన నిజమైన, సామాన్య కరుడుగట్టిన కాంగ్రెస్ కార్యకర్తకు దక్కిన గౌరవం నేటి మంత్రి పదవి

- ఎమ్మెల్యే గెలిచిన అడ్లూరికి తొలిసారికె మంత్రి పదవి







తొలిఅడుగు, ధర్మపురి, జూన్ 09 : అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అంటే ఒక గొప్ప ఆలోచన గల వ్యక్తి కాంగ్రెస్ పార్టీకి నికార్సైన నిజమైన కరుడుగట్టిన కాంగ్రెస్ కార్యకర్త ఆయనే కాంగ్రెస్ పార్టీ బలోపితం కోసం ఎన్నో కష్టాలు ఎదుర్కొని నిలబడ్డ నికార్సైన ఒక గొప్ప కార్యకర్త అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అడ్లూరి 1968 లో ఆయన కరీంనగర్ జిల్లాలోని జన్మించారు పెద్దపల్లి కళాశాలలోని ఐటిఐ పూర్తి చేశారు, 1886-1994 మధ్య కరీంనగర్ జిల్లా ఎన్ ఎస్ యూ ఐ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు 1996 2001 మధ్య ఏపీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు 2006లో ధర్మారం జడ్పిటిసిగా పోటీ చేసి మొట్టమొదటిసారి ప్రజాప్రతినిధిగా ఎన్నికయ్యారు, 2009లో ధర్మపురి నియోజకవర్గ శాసన సభ్యులుగా పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓటమిపాలయ్యారు 2010-2012 మధ్య కరీంనగర్ జెడ్పి చైర్మన్ గా పనిచేశారు, 2013-2014 మధ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా పనిచేశారు, 2014-2018 అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చూడాల్సి వచ్చింది,2018 నుండి జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు, పెద్దపల్లిలోని దళిత కుటుంబంలో పుట్టిన అడ్లూరి తన సొంత తెలివితోటలతో కాంగ్రెస్ పార్టీ కోసం ఎంతో శ్రమించి పార్టీని బలోపేతం చేసుకుంటూ తనకంటూ గొప్ప గుర్తింపు తెచ్చుకున్న మహా నాయకుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, తెలంగాణ ఉద్యమంలో కూడా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అప్పటీ ఆంధ్ర ముఖ్యమంత్రుల తో కూడ ఏమాత్రం వెనుకకు తగ్గకుండా తెలంగాణ వాదాన్ని లేవని ఎత్తుకుంటూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావాలని ఉద్యమించిన ఉద్యమ నాయకుడు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయాలని అప్పటి శ్రీకృష్ణ కమిటీకి ఉమ్మడి కరీంనగర్ జిల్లా పక్షాన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేయాలని నివేదిక ఇవ్వడం జరిగింది, గడిచిన టిఆర్ఎస్ బి ఆర్ ఎస్ ప్రభుత్వం హాయంలో ఎన్ని ఇబ్బందులు పెట్టిన అడ్లూరుని నమ్ముకున్న వాళ్ళ కోసం ఎన్ని కష్టా నష్టాలు ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీ కోసం ఎంతో శ్రమించి రెండువేల 23న ధర్మపురి శాసనసభ్యులుగా ఎన్నికైన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పార్టీకి సిన్సియర్ కార్యకర్తగా ఉన్నందుకే ఆయనకు నేటి గౌరవం మంత్రి పదవి ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, మంత్రి పదవి ఇచ్చినందుకుగాను కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కార్గే గారికి, శ్రీమతి శ్రీ సోనియా గాంధీ గారికి, శ్రీ రాహుల్ గాంధీ గారికి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారికి,ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారికి,మొదటి నుండి వెన్నంటే ఉండి ప్రతి విజయానికి దోహాద పడుతున్న మంత్రివర్యులు దుద్దుల శ్రీధర్ బాబు గారికి,మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి గారికి, ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు, ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులతో ఈరోజు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న శుభ సందర్భంగా మీ ఆశీస్సులు ఎప్పటికీ ఇలానే ఉండాలని కోరుకుంటూ అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## షైనింగ్ స్టార్స్ అవార్డు అందుకున్న కంభం ఆల్ఫా హైస్కూల్ బాలిక మొహసిన.







తొలిఅడుగు, ప్రకాశం జిల్లా, జూన్ 09 : ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి మంత్రి నారా లోకేష్ పదవతరగతి పరీక్షల్లో 500 ల మార్కులకు పైగా ఉత్తీర్ణత సాధించిన బాలబాలికలకు షైనింగ్ స్టార్స్ అవార్డులు ప్రకటించారు.అందులో భాగంగా ప్రకాశంజిల్లా కంభం పట్టణంలోని ఆల్ఫా హైస్కూల్ పదవతరగతి పరీక్షల్లో 594/600 ల మార్కులు సాధించిన షేక్. మొహసిన కు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా గారు తమ చేతుల మీదుగా షైనింగ్ అవార్డు,షైనింగ్ మెడల్, 20000 వేల రూపాయల చెక్కు అందించారు.ఈ కార్యక్రమములో జిల్లా విద్యాశాఖ అధికారి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, జిల్లా జనసేన నాయకులు షేక్ రియాజ్,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి ని కలసి శుభాకాంక్షలు తెలిపిన దేశిని కోటి , దొంత రమేష్



తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 09 : ఈరోజు హైదరాబాద్ లో నూతనంగా తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలసి శుభాకాంక్షలు తెలియజేసిన హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశినికోటి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, దొంత రమేష్ మాజీ %ూజ% సెల్ జాయింట్ కన్వీనర్, జిల్లెల్ల తిరుపతి రెడ్డి మాజీ మండల అధ్యక్షులు మాజీ సర్పంచ్, కళ్లెం సత్యనారాయణ రెడ్డి సొసైటీ చైర్మెన్ భోగంపాడు ఎక్కటి మధుసూదన్ రెడ్డి మాజీ సర్పంచ్, యూత్ కాంగ్రెస్ నాయకులు జిల్లెల్ల శ్రీపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల ను బలోపేతం చేసి బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలించాలి అని జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మంతెన మణికుమార్

తొలిఅడుగు, జనగామ, జూన్ 09 : బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల ను బలోపేతం చేసి బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలించాలి అని జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు మాట్లాడుతూ విద్య నా హక్కు బాల కార్మికుల వ్యవస్థను అంతం చేద్దాం అనే నినాదంతో ముందుకు పోవాలని పిలుపునిచ్చారు ఈ దేశం అభివృద్ధి చెందాలంటే నేటి బాలలే రేపటి భావి భారత పౌరులుగా తయారు కావాలంటే రాష్ట్ర ప్రభుత్వం బాల కార్మిక వ్యవస్థను రూపుమాపేందుకు ప్రత్యేకమైన చర్యలు చేపట్టాలన్నారు బాలలు స్వేచ్ఛగా ఉండే వాతావరణాన్ని కల్పించాలి ప్రతి చిన్న విషయానికి మందలించవద్దన్నారు బాలలు బడిలో ఉండాలి పనిలో ఉంటే నేరమని బాల కార్మికులు పనిలో ఉంటే కఠినమైన చర్యలు తీసుకోవాలని లేదా టోల్ ఫ్రీ నెంబర్ కి 1098 సమాచారం అందించాలని వారు ఒక ప్రకటనలో తెలిపారు అదేవిధంగా హొటల్లో ఇటుక బట్టీలలో ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కార్మికుల పిల్లల కోసం వర్క్ సైడ్ స్కూల్ ఇటుక బట్టి యజమానులు ఏర్పాటు చేయాలి అని కార్మికుల పిల్లల ఆరోగ్యం కోసం జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టా లని వర్క్ సైడ్ స్కూల్ నిర్వహించని ఇటుక పట్టి యజమానులపై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ప్రైవేటు విద్యకు దీటుగా ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని కోరారు.



## ప్రభుత్వ బడులలో పిల్లల్ని చేర్పించండి




తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 09 : ప్రభుత్వ బడులలోపిల్లల సంఖ్య పెంచడానికి తల్లిదండ్రులని చైతన్యం చేయడానికి టిపిటిఎఫ్ గజ్వేల్ జోన్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించడంజరుగుతుందని, ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు గజ్వేల్ మండలం కొల్గూరు గ్రామంలో టిపిటిఎఫ్ బడిబాట ప్రచార కళాజాత కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఫెడరేషన్ పూర్వ అధ్యక్షులు రామచంద్రం సార్ మాట్లాడుతూ ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్య నమోదు పెంపుకై ఈ కార్యక్రమం గజ్వేల్ జోన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు జిల్లా ప్రధాన కార్యదర్శి చుంచు నరేందర్ మాట్లాడుతూ విద్యార్థులే పాఠశాలలకు పట్టుకొమ్మలని విద్యార్థులు ఉన్నప్పుడే పాఠశాలలు సమర్థవంతంగా నడుస్తాయని ఈ కార్యక్రమం తీసుకోవడం జరిగిందని అన్నారు ఈ సందర్భంగా కళాజాత టీం నాయకులు అక్కారం సత్తయ్య సార్ మాట్లాడుతూ మాటకంటే పాట బలమైనదని పాటల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల పెంపుకై కళాజాత కార్యక్రమాన్ని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యాయులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు జోన్ కన్వీనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ కళాజాత కార్యక్రమాన్ని ఆదరిస్తున్నందుకు ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు పాఠశాల ఉపాధ్యాయులు విద్యాసాగర్ మాట్లాడుతూ టిపిటిఎఫ్ బడిబాట ప్రచార కార్యక్రమంలో భాగంగా కొలుగూరు గ్రామంలో నిర్వహిస్తున్నటువంటి బడిబాట ప్రచారాన్ని ఆలోచించి బడి ఈడు కలిగిన పిల్లలందరినీ కొనుగోరు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పిలుపునిచ్చారు ఇట్టి కార్యక్రమంలో గజ్వెల్ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు తాళ్ల నాగరాజు, గోక విద్య సాగర్ సీనియర్ నాయకులు రాజులు, జిల్లా ఉపాధ్యక్షులు పాప గారి పాపిరెడ్డి,నేతి శంకర్, పంబాల ఎల్లయ్య, కటకం రాజయ్య,పిల్లి రాములు, దమ్మని మల్లయ్య, నర్సిములు గౌడ్,ఆకుల శ్రీనివాస్, పురాణం శ్రీనివాస్, కరుణాకర్, స్వర్గం రాజేష%శీ%, వేణు, మహేందర్ రెడ్డి, యాదయ్య, భాస్కర్,సురేష్, నాగస్వామి, వి, శ్రీనివాస్ మరియు పాఠశాల బృందం ప్రధానోపాధ్యాయులు లత మంగేశ్వరి, ప్రణిత, శివలింగం, ప్రసాద్, బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లాలో జిల్లా అధ్యక్షురాలైన బి. ఇందిరా ఆధ్వర్యంలో ఎగ్జిక్యూటివ్ బాడీ మీటింగ్







తొలిఅడుగు, జనగామ, జూన్ 09 : జనగామ జిల్లాలో జిల్లా అధ్యక్షురాలైన బి. ఇందిరా ఆధ్వర్యంలో జనగామ జిల్లా ఎగ్జిక్యూటివ్ బాడీ మీటింగ్ జరిగింది ఇందుకుగాను మన తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి మొగిలి సునీతారావు ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. జనగామ జిల్లాలో మొదటిగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే కార్యక్రమంలో భాగంగా ర్యాలీ మరియు జనగామ చౌరస్తాలోని బాబా సాహెబ్ అంబెడ్కర్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులు అర్పించడం జరిగింది. మోడీ ప్రభుత్వం గ్యాస్ ధర పెంచిన విషయం అందరికి విదితమే. నిత్యవసరాలు ధరలు పెంచి, గ్యాస్ పెంచినందుకు గాను నెహ్రూ పార్క్ చౌరస్తా దగ్గర నిరసన ధర్న మహిళా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ బాడీ మీటింగ్ డిసిసి కార్యాలయము నందు జరిగింది. దీనిలో జనగామకు సంబందించిన జిల్లా ,బ్లాక్, బూత్ కమిటీ అధ్యక్షురాళ్లు మరియు కమిటీ సభ్యులకు నియామక పత్రాలు ఇవ్వడంతో పాటు గ్రౌండ్ లెవెల్ నుంచి పార్టీని మరియు బూత్ లెవెల్ పటిష్టం చేయడానికి దిశా నిర్దేశించడం జరిగింది. ఇందులో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చివరిగా మన తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్నబియ్యం కార్యక్రమం ఒక లబ్ధిదారులైన షామీర్పేట్ గ్రామంలో గల శ్రీమతి కే.లక్ష్మీ ఇంట్లో భోజనం చేయడం జరిగింది. వారితో మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం అనేది ఎన్నడూ ఏ ప్రభుత్వం ఇవ్వలేదు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది అని చెప్పి గర్వంగా ఉందని చెప్పారు. గ్రామంలో ఉన్నవాళ్లు తెలంగాణ ప్రభుత్వానికి మరియు సివిల్ సప్లై మంత్రి శ్రీ ఉత్తంకుమార్ రెడ్డి కి ధన్యవాదాలు చెప్పడం హర్షణీయం ఇట్టి కార్యక్రమానికి జనగామ జిల్లాకు సంబంధించిన మహిళ కాంగ్రెస్ నేతలు పాల్గొనడం జరిగింది.

## జర్నలిస్టుల సమస్యల పై పోరాడుదాం

**– తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జనగాం జిల్లా ఇంచార్జి మొహమ్మద్. షానూర్ బాబా**



తొలిఅడుగు, జనగాం, జూన్ 09 : తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న జర్నలిస్టు సమస్యలను పోరాడి సాధిద్దామని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జనగామ జిల్లా ఇంచార్జి మహమ్మద్ షానూర్ బాబా అన్నారు. సోమవారం రోజున తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జనగామ జిల్లా అధ్యక్షులు బూస రమేష్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జనగామ జిల్లా ఇన్చార్జి షానూర్ బాబా పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందని సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్ల స్థలాల సమస్యలు, కార్పొరేట్ హాస్పిటల్ లో హెల్త్ కార్డులు చెల్లకపోవడం, జర్నలిస్టులపై దాడులు పెరగడం, అర్హులైన అందరికీ అందరికీ అక్రిడేషన్ కార్డులు కల్పించాలని,50 సంవత్సరాలు పైబడిన జర్నలిస్టులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని, ప్రతి జర్నలిస్టులకు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రాజేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభానికి హెూంమంత్రి అమీత్ షాను ఆహ్వానించిన ఎంపి

తొలిఅడుగు, నిజామాబాద్, జూన్ 09 : పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభానికి హెూంమంత్రి అమీత్ షాను నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ఎంపీ అరవింద్,జాతీయ పసుపు బోర్డు చైర్పర్సన్ పల్లె గంగా రెడ్డిలో కలిసి న్యూఢిల్లీలో ఆహ్వానించారు. కేంద్ర హెూం, సహకార మంత్రి అమిత్ షా తెలంగాణలోని నిజామాబాద్లో జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించనున్నారని ఎంపీ అరవింద్ తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో అమిత్ షా జాతీయ పసుపు బోర్డు అధికారిక లోగోను కూడా ఆవిష్కరించనున్నారని పేర్కొన్నారు. ఇది భారతదేశంలో పసుపు పండించే సమాజానికి సాధికారత,ఆవిష్కరణ,ప్రపంచ మార్కెట్ యాక్సెస్ యొక్క కొత్త శకానికి ప్రతీక అని తెలిపారు. దేశవ్యాప్తంగా పసుపు రైతులకు చారిత్రాత్మక మైలురాయి అయిన తెలంగాణలోని నిజామాబాద్లో జాతీయ పసుపు బోర్డు ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించాలనే ఆహ్వానాన్ని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా మనస్ఫూర్తిగా అంగీకరించడం సంతోషకరమన్నారు. నిజామాబాద్లో బోర్డు, దాని ప్రధాన కార్యాలయం ఏర్పాటు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దార్శనిక నాయకత్వంలో, రైతుల గొంతును గౌరవించడానికి, దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న వాగ్దానాలను దృఢ సంకల్పం,సమగ్రతతో నెరవేర్చడానికి భారత ప్రభుత్వం యొక్క నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమం జూన్ చివరి వారంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఖచ్చితమైన తేదీ, సమయాన్ని ప్రకటిస్తామని తెలిపారు.



# సబ్ జూనియర్ హాకీ టోర్నీలో కరీంనగర్ జిల్లాకి ప్రాతినిధ్యం



తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 09 : ఆదిలాబాద్‌లో సోమవారం నుండి ఈ నెల 11వ తేదీ వరకు జరుగుతున్న రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ హాకీ టోర్నమెంట్లో కరీంనగర్ జిల్లా తరపున హాకీ క్రీడాకారులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ సెక్రెటరీ తారక్ హైమద్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బండా శ్రీనివాస్, మాట్లాడుతూ మా జిల్లా నుంచి ఎంపికైన యువ ఆటగాళ్లు ప్రతిభను చాటుకుని జిల్లా ఖ్యాతిని మరింతగా పెంచుతారనే ఆశాభావం ఉన్నది. రాష్ట్ర స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించి జాతీయ స్థాయికి అర్హత పొందాలని ఆకాంక్షిస్తున్నాం. అని తెలిపారు. టోర్నమెంట్ కోసం కరీంనగర్ జిల్లా నుంచి ఎంపికైన జట్టు సభ్యులు కృతిక్ పటేల్, చిన్నవేని అఖిల్, వినీల్ కుమార్, కొండపాక రిత్విక్, జయంత్, రామ్ చరణ్, కిషోర్, మొహమ్మద్ అవాన్, దుర్గరాజు, సర్దార్ అశ్మీత్ సింగ్, సర్దార్ కరణ్ రాజ్ సింగ్, శ్రీరామ్ (కెప్టెన్), సాయి విఘ్నేష్, సోని అశుతోష్, హర్షిత్, తల్లపెల్లి సైనాథ్, తమ్మిశెట్టి శశాంక్, హర్విందర్ సింగ్, తల్లపెల్లి విష్వక్సేన్. ఈ యువ క్రీడాకారులకు జిల్లాలోని క్రీడాభిమానుల నుంచి అభినందనలు తెలిపారు.

# ముట్రాజ్ పల్లి పాఠశాల పరిధిలో టిపిటిఎఫ్ ప్రచార యాత్ర 7వ రోజులి




తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 09 : ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి, జి విద్యాసాగర్ రాష్ట్ర కౌన్సిలర్ రాజులు మరియు సీనియర్ నాయకులు ఎల్లయ్య, దమ్మని మల్లయ్య, వేముల మల్లేశం, మరియు డి వేణు,వి శ్రీనివాస్ మరియు ముట్రాజ్ పల్లి ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్ ఉపాధ్యాయులు అక్కారం సత్తయ్య సార్ కళాబృందం ఈ కార్యక్రమం గజ్వేల్ జోన్ ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగింది.

# హుజురాబాద్ ఏరియా వైద్యశాల సూపరిండెంట్ నల్ల నారాయణరెడ్డికి ఘన సన్మానం



తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 09 : తెలంగాణ బీసీ సిటిజన్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో హుజురాబాద్ ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ నల్ల నారాయణరెడ్డిని హుజురాబాద్ పట్టణములోని మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్య, బీసీ సిటిజన్ ఫోరం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చందుపట్ల జనార్ధన్, సందేల వెంకన్న మాట్లాడుతూ హుజురాబాద్ ఏరియా హాస్పిటల్ కు నల్ల నారాయణరెడ్డి సుపరింటిడెంట్ గా రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వైద్యో నారాయణ హరి అనే విధంగా పనిచేస్తూ హాస్పిటల్ కు మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో వైద్యులది ప్రధాన పాత్ర అని గుర్తిస్తూ వైద్యులందరూ సామాన్య ప్రజానీకానికి అందుబాటులో ఉంటూ సరి అయిన విధంగా తమ బాధ్యతను నిర్వర్తించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా హుజురాబాద్ ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ గానే కాకుండా ఒక వైద్యాధికారిగా పనిచేస్తూ వైద్యులతో పాటు ప్రజలందరికీ ఆదర్శంగా ఉంటూ హుజూరాబాద్ ప్రాంతంలోని ప్రజల ప్రజల ఆదరాభిమానాలను చూరగొంటూ ఉత్తమ వైద్యాధికారిగా రాణించాలని ఆకాంక్షించారు.?? ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ఆలేటి రవీందర్, కోశాధికారి ఆకుల సదానందం, కార్యదర్శి ఉప్పు శ్రీనివాస్, విలేకరులు ఇప్పకాయల సాగర్, రాఘవుల శ్రీనివాస్, ముషం రమేష్, పల్లె సతీష్, బీసీ నాయకులు సందుపట్ల సదానందం, గరవేనా శ్రీకాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి ప్రచారం చేయాలి





తొలిఅడుగు, ధర్మపురి ప్రతినిది: జూన్09 : పెగడపల్లి:పెగడపెల్లి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి అధ్యక్షతన బిజెపి మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర నాయకులు కన్నం అంజయ్య మాట్లాడుతూ 11 ఏళ్ల నరేంద్ర మోడీ పాలన సంక్షేమం, అభివృద్ధిలో దూసుకుపోయాయని ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 11వ స్థానంలో ఉన్న భారతదేశం నాలుగవ స్థానానికి చేరుకుందని రానున్న రోజుల్లో అమెరికా జర్మనీ తర్వాత అతిపెద్ద మూడో ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతుందని అన్నారు. 11 ఏళ్ల పాలనలో దేశంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి తీసుకువచ్చిన అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటింటికి ప్రచారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలను కైవసం చేసుకునే విధంగా కార్యకర్తలు కృషిచేసి పార్టీని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. బిజెపి రాష్ట్ర శాఖ సూచన మేరకు జూన్ 5 నుండి ఆగస్టు 15 వరకు ప్రతి బూతులో కనీసం 11 మొక్కలు నాటి వాటి సంరక్షణకు తగిన చర్యలు తీసుకొని పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా సమావేశ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఆత్మనిర్భర్ లో భాగంగా మేక్ ఇండియా,మేడ్ ఇండియా,స్కిల్ ఇండియా లాంటి పథకాల ద్వారా భారతదేశం సొంత పరిజ్ఞానంతో ఆపరేషన్ సింధూర్ లో ప్రయోగించబడిన బ్రహ్మోస్ మిస్సైల్స్ ప్రపంచాన్ని నివ్వెర పోయేలా చేశాయని అన్నారు.ఇట్టి సమావేశంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మ్రరిపెల్లి సత్యమ్ సీనియర్ నాయకులు గంగుల కొమురెల్లి, సంకిటి రవీందర్ రెడ్డి, కోట మల్లేశం,కొత్తూరు బాబు, తోడేటి గట్టయ్య, గంగాధర శ్రీనివాస్,మంద భీమయ్య, వరద రాము, కాశెట్టి రాజు, తడగొండ శ్రీనివాస్,పూసాలా సునీల్, కన్నం పవన్, చేపూరి సురేష్ నరుకుల శ్రీధర్,కూన కుమార్,మారుకొండ రాజయ్య, క్యాస నవీన్,అయిలవేణి అనిల్,మ్యాక భాస్కర్ రెడ్డి,పెద్ది భీరయ్య, తిరుపతి నాయక్,పూసాల మహేష్ గన్నవేని శేఖర్ తదితరులు పాల్గొన్నారు..

# జైల్లో పెట్టిన రైతులను విడుదల చేయాలి

**– ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య డిమాండ్**



తొలిఅడుగు, నిజామాబాద్, జూన్ 09 : గద్వాల జిల్లా జోగులాంబ మండలంలోని పెద్ద ధన్వాడలో ఇథనాయిల్ ఫ్యాక్టరీ వల్ల గాలి,నీరు,భూమి కలుషితమై ప్రజల ఆరోగ్యాలను దెబ్బతింటాయని , ఫ్యాక్టరీ నిర్మాణం జరపవద్దన్న రైతులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేసులు పెట్టారని, వెంటనే వారిపై మోపబడిన కేసులను ఉపసంహరించి జైల్లో ఉన్న రైతులను విడుదల చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐకేఎంఎస్ జిల్లా కార్యవర్గ సమావేశం ఎన్ ఆర్ భవన్ కోటగల్లి లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య మాట్లాడుతూ ముందుగా ఏఐకేఎంఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు అమరుడు కామ్రేడ్ నాయక్ వాడి నరసయ్య కు సమావేశంలో ఘన నివాళులర్పించారు. అనంతరం భూమయ్య మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున ప్రభుత్వం రైతాంగానికి సరిపడా అన్ని రకాల నాణ్యమైన విత్తనాలు ఎరువులు,పురుగుమందులు, ఎస్సీ ఎస్టీ రైతులకు ఉచితంగాను మిగతా రైతులకు 50% పై అందించాలని ఆయన అన్నారు.రైతులందరికీ సరిపడ రుణాలు అందించాలన్నారు. మార్కెట్లో ప్రైవేట్ విత్తనాల కంపెనీలు, నకిలీ విత్తనాలు రైతులకు అంటగడుతున్నారని ప్రైవేట్ వ్యాపారుల మోసాలకు గురికాకుండా రైతాంగాన్ని కాపాడేందుకు అట్టి వ్యాపారులపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని భూమయ్య అన్నారు. తెలంగాణ విత్తనాభివృద్ధికి ప్రభుత్వం ఇవ్వాల్సిన 450 కోట్ల రూపాయలు విడుదల చేయాలని, ఈ సంస్థ ద్వారానే రైతులకు నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయిరెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు అగు ఎర్రన్న బి.సాయిలు,సహాయ కార్యదర్శి పర్వన్న, నాయకులు పోచన్న, తదితరులు పాల్గొన్నారు.

# కోటగల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం



తొలిఅడుగు, నిజామాబాద్, జూన్ 09 : బడిబాట కార్యక్రమంలో భాగంగా 4వ రోజు సోమవారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కోటగల్లి (శంకర్ భవన్) పాఠశాల పరిధిలోని కోటగల్లీలో బడి ఈడు, డ్రాప్ అవుట్, ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ప్రధానోపాధ్యాయులు రామచందర్ గైక్వాడ్ ఆధ్వర్యలో ఉపాధ్యాయులు ఇంటింటిని సందర్శించారు. అనంతరం అంగన్వాడి సెంటర్ ను సందర్శించి అంగన్వాడి టీచర్ సహకారం తో ముగ్గురు పిల్లలను గుర్తించి, తర్వాత ఇందిరా చౌక్, భగత్ సింగ్ చౌక్ లో ప్రభుత్వ పాఠశాలకు పిల్లలను పంపాలని ఫ్లెక్సీ ప్రదర్శించి కరపత్రాలను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సదుపాయాల గురించి ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. స్పందించిన తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల కే పంపిస్తామని హామీ ఇచ్చినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఇంటింటి ప్రచారంలో ఉపాధ్యాయులు దయానంద్, ప్రసన్న, లక్ష్మి, మమత, ము కుంద్, సంతోష్, నందిని, ఎండిఎం ఇంచార్జి పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.